# షేవకోరణం

శ్రీవిరించి

"ప్రియాగేయాలు.... మీ కవిత్వం .... చాలా కష్టమా? "అనడిగాడు. ఆమె నవ్వింది. ఇంగ్లీషు మాట్లాడడం అంతఅభ్యాసం లేనందువల్ల తడబడుతున్నట్లుగా చేతివేళ్ల మధ్య "కలం" పట్టుకున్నట్లు, గాలిలో వ్రాస్తున్నట్లు అభినయిస్తూ "అవును చాల కష్టం వ్రాయటానికి" అన్నది.

అతను కడుపార నవ్వాడు. ఈ తెలివయిన జోక్‌కు. "అయితే చదవటానికి కష్టం కాదన్నమాట" అన్నాడు నవ్వుల మధ్యలోనే.

అతని నవ్వు ఆమెకు అర్థంకాలేదు. అయినా తన చిరు మందహాసం కొనసాగిస్తూ "అంత కష్టంకాదు చదవటానికి" అంది

"బాగుంది బాగుంది" అన్నాడు. ఆమె నుంచి యిలా సూటిగా నిజాయితీగా జవాబు రావటం అతన్నిఉక్కిరి బిక్కిరి చేసింది.

అతను నలభయ్యోపడిలో వున్న బ్రహ్మచారి. స్ఫూరద్రూపి. గిరిజాలజుట్టు రచయిత. ఒకమంచి పుస్తకం వ్రాశాడు. తరువాతమూడు ముందుమంచిపుస్తకం వ్రాశాడు గనుక పేరు వచ్చేసింది. జీవితం అంతా యధాలాపంగా గడిచిపోతూ యింతవరకూ వివాహం చేసుకోలేదు. కీర్తి ఆకాశం వయిపు పాకుతోంది. శక్తి మాత్రం ఉడిగిపోతోంది. తప్పనిసరి అయి యేదో వ్రాయవలసి రావటం, ఆ గుంజాటన, పదిమందిచేత చదివించాలనే తపన. సాహిత్యాన్ని గురించి మాటాడేందుకు ఆహ్వానాలు, రచనలు చదివేందుకు వేదికలు.... యిలాంటి వాటిమధ్య గందరగోళమయిన యాతనలో పడిపోయి యున్నాడు. ప్రభుత్వం అతనికి "ట్రావెల్ గ్రాంట్" యిచ్చింది, దేశం చూచి రమ్మని. సంస్కృతికి ప్రతినిధిగా వివిధ ప్రాంతాలలో పర్యటనలు; జనంతో సమావేశాలు, తోటి రచయిత(త్రు)లతో సమాగమాలు- యిలా కాలం అంతా వ్యయం అయిపోతోంది. యాంత్రికంగా యీ పని చేసుకుంటూ పోతూ వుంటే యేదో బరువు తరిగిపోతున్నట్లూ, భయం తొలిగిపోతున్నట్లూ అనిపిస్తోంది.

"ఆథర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా" సమావేశాలలో పాల్గొనడానికి న్యూఢిల్లీ చేరుకున్నాడు.

"గాంధీ పీస్ ఫౌండేషన్"లో మకాం. చాలగదులు వున్నాయి అక్కడ. ఒక గదిలో తను, యిద్దరు తమిళ సోదరులు. పక్కగదిలో అరుణ, మరో యిద్దరు. ముగ్గురు మూడు భాషలలో వ్రాస్తారు. అరుణ సింధీలో కవిత్వం కూరుస్తుంది. మొదటి పరిచయంలోనే ఆమెను అభిమానించడం ప్రారంభించాడు అతను.

ఉదయం "బ్రేక్ ఫాస్ట్" కోసం కిందికి దిగివచ్చినప్పుడు "టేబుల్" దగ్గర ఆమె వంటరిగా కూర్చుంది. "నమస్తే" చెబుతూ దగ్గరగా వెళ్లాడు.

"రండి. శ్రీధర్— ఏరి మీ యిద్దరు దక్షిణరచయితలు....?"అందిఆమె మాటలు కలగలుపుగా, ఇంగ్లీషులో.

"మీ యిద్దరు రచయిత్రులను వెదకటానికి వెళ్ళినట్లున్నారు;నేను మిగిలిపోయాను —" అన్నాడు శ్రీధర్- ఆమె నవ్వింది.

కాఫీ తాగుతూ వుండగా "అభ్యుదయ రచయితలా మీరు?" అంది.

"ఈ రోజుల్లో అభ్యుదయం కోరనివాళ్లు యెవరుంటారు, చూడండి.... ప్రశ్నను సాచివేశాడు. నిజానికి అతనికి యీ తేడాలు యెప్పుడూ అర్థంకాలేదు. ఎలాగయినా వంటపట్టించుకోవాలని తీవ్రమయిన ప్రయత్నం చేసింది కూడాలేదు.

ఆమెను గురించి ముందు పరిచయం చేస్తూ "లయిజన్ ఆఫీసర్" అన్నమాటలు గుర్తు వచ్చాయి.

"చాల ప్రచారంలో ఉన్న రచయిత్రి అరుణ.... ఆమె పుస్తకాలు షాపులలో దొరకవు. అచ్చయిన వారం రోజులలో అయిపోయినవి అంటారు పబ్లిషర్లు. రెండు లక్షల ప్రతులు- యీ సరికి 'సోల్డ్ అవుట్'

ఆమె అడిగింది "మీ నవల పేరు యేమిటన్నారు?"

"కొత్త నక్షత్రం"

—ఈ నవల బాగా పేరు చేసుకుంది. ప్రతి యువకుడూ దీన్ని చదివాడు. ఆ రోజులలో అయితే దీన్ని గురించి చర్చించడం ఒక "ఫేషన్", "సింబల్" అయిపోయింది. "కొత్తనక్షత్రం" చదవనివాడివి నువ్వేం మనిషివి—అన్నట్లు చూచేవాళ్ళు బడిపిల్లలు- కాలేజి విద్యార్థులు- ఉద్యో

# అంతరాలు

మాకు లేవు ఉషస్సులు శరత్తులు
మాకు రావు ఉగాదులు సంక్రాంతులు.
మాకు లేవు గ్యాసు స్టవులు ప్రెషర్ కుక్కర్లు

మిల్కు బాయిలర్లు మసాలా గ్రైండర్లు
కాలాన్ని వంటలను గంటలతో కొలిచే సాధనాలు
మా కుంపట్లు రగలవు తడి బొగ్గులు పచ్చికట్టెలు
వంటిల్లంతా పొగమయం అరచేతులు మసికి నిలయం.

మాకు లేవు సరస్వతి విద్యా మందిరాలు శారదా నిలయాలు
నిర్మలా కాన్వెంటులు న్యూ మాడల్ ప్రైమరీ స్కూళ్లు
మా పిల్లల చదువులు వీధి బడులలోనే మొదలు
అ ఆలు రాని అయ్యవారు చదువురాదని
చింత బరికెలతో బాదితే వాతలు తేలిన పిల్లలు లబోదిబో

మాకు లేవు మంచి బట్టలు నగలు నాణ్యాలు.
డ్రస్సింగు టేబుళ్లు అలంకరణ సాధనాలు
ఫారెన్ పౌడర్లు సెంట్లు ఐబ్రోలు నెయిల్ పాలీషులు.
మా బట్టలనే చింకి పీలికలకు మాసికలతో పంచర్లు
మట్టిగాజులు ప్లాస్టికు పూసలు
చౌక రకం పౌడరు పావలా కాటుక.
అవే మాకు ఆకాశాన్నంటే చుక్కలు

మాకు లేవు పైకి వెళ్ళే సోపాన పంక్తులు
డబ్బుతోకానే చదువురాని డిగ్రీలు
మా సమాధులే మీ భావికి పునాదులు
మీ గమ్యం పురోగమనం మాగమ్యం తిరోగమనం.

.... పి. పద్మావతి

గస్తులు- రిటైరయిన వాళ్ళు కూడ.

అందులో అనేక పాత్రలు.

ఏది కొత్త నక్షత్రమో యితమిత్థంగా తేలదు.

ప్రతి మనిషీ- ఆడ.మగ-తానే కొత్త నక్షత్రం అనుకుంటూ రోజులు గడిపి వేస్తుంది.

'ఆదాన్-ప్రదాన్ స్కీంలో. దీన్ని అన్ని భాషలలోనికి- యింకో అయిదారేళ్ళు పోయిన తరువాత- అనువదింప చేస్తాం అని నేషనల్ బుక్ట్రస్ట్‌వారు అనధికారంగా- రహస్యంగా- చెప్పింది. అందుకనే యీ లోపల కొందరు యితర భాషలవాళ్ళు "పర్మిషన్" అడిగితే శ్రీధర్ యివ్వలేదు. జాప్యం చేశాడు.... అసలు కారణం చెప్పకుండానే.

కొంతమంది విమర్శకులు కొత్త నక్షత్రాన్ని యేకిపారేశారు

-ఇందులో యేమీ సందేశంలేదు.

-చదువరులను నిరాశలో ముంచుతుంది.

-హాయిగా చదివేందుకు వీలు.

-నూరు సంవత్సరాల తరువాతనో/వెనకనో రావలసిన పుస్తకం.

—యిలా రకరకాల అభిప్రాయాలు ప్రచారం చేశారు. ఈ అభిప్రాయాలు అతనికి మరికాస్త "బరువు" యేర్పడేందుకు దోహదం చేశాయి.

"మీరు యెక్కడ వుంటారు?" అనడిగింది.

తన "కార్డ్" తీసి యిచ్చాడు "కాని యెప్పుడూ అక్కడ వుండను. దేశం తిరుగుతూ వుంటాను. పోస్టు వాళ్ళ కోసం ఆ అడ్రెస్. అంతే-"

"భార్య- పిల్లలూ- " ఆమె ప్రశ్న ఊహించుకోవడం కష్టం కాదు.

"జీవితంలో అతి పరిచయం అయిపోయింది. వివాహం చేసుకోవడం పడలేదు-" అని బదులు చెప్పాడు. దేశంలో సన్యాసుల సంఖ్య మరీ తగ్గిపోయింది. అందుచేత ప్రతి మనిషిలోను "సన్యాసి" మనస్తత్వం కాస్తో కూస్తో చోటు చేసుకుంటుంది-" అని అతని అభిప్రాయం మన వాళ్ళు యెవరేనా యీ ప్రశ్న అడిగితే యిలాగే సమాధానం చెప్పేవాడు. కాని అరుణతో ఎలా?

తన రాష్ట్రం, తన ప్రజల అలవాట్లు. సాంఘిక పరిస్థితులు, కట్టుబాట్లు, జాతీయ ఉద్యమాలు యెలా బయలుదేరిండి, యెలా వ్యాపించింది. సాహిత్యంలో యివన్నీ యెలా ప్రవేశించిందీ.... అతను గంటల తరబడి మాట్లాడుతాడు.

నిజానికి అతను దేశం పదిమూలల ప్రచారం చేసేది యీ అభిప్రాయాలే.

"ఓ మంచి పుస్తకం వ్రాసిన దక్షిణాది రచయితను కలుసుకోవడం యీ "ట్రిప్" లోనేను పొందిన లాభం —" అంది అరుణ లిప్‌స్టిక్ చప్పరిస్తూ.

"పన్నెండు సంవత్సరాలు అయింది అది వ్రాసి-"

"తరువాత.... యింక యేం యేం రాశారు?"

"మరో మూడు.అంత అభిరుచి దాయకమయినవి కాదు. ఒకటయితే వ్యాసాల సంపుటం.... ఓ పెద్ద నవల.... ఆరు సంవత్సరాలు తీరుబడిగా ఆలోచించి మరీ వ్రాశాను.... చాల కష్టపడ్డాను. "అనంతరం" అని దానిపేరు." కాని ఎవరూ బాగుంది అనలేదు. — రచన సాఫీగా సాగదు.

అడుగడుగునా ఆలోచనలు రేకెత్తిస్తుంది. కొనకంటా చదివించకు పోదు—"

"నాకో ప్రతి యివ్వండి. చదివి, బాగా వుందని వ్రాస్తాను."

"ఇంగ్లీషుకు తర్జుమా కాలేదు."

"ఫర్వాలేదు. మీ భాషలోనే యివ్వండి. చదివించుకుంటాను. సరస్వతికి యే భాష అయితేనేం?... అభ్యంతరం లేదుగా...."

శ్రీధర్‌కు కాస్త గర్వం, అతిశయం కలిగాయి.

"తప్పకుండా యిస్తాను. సాయంత్రం పట్టుకు వస్తాను-"

--ఇద్దరూ తమతమ గదుల్లోనికి వెళ్ళిపోయినారు.

మంచి అనువాదకులు కూడా తారస పడతారు యిక్కడ. లయిజన్ ఆఫీసరు ఒకతన్ని పరిచయం చేస్తూ అన్నాడు నిన్న. ఇతను .... 'అనాకుతం' అనే నవల అనువాదం చేశాడు. గుజరాతీనుంచి మా భాషకు, గట్టివాడు....' అని.

"అనాకుతం చాల చక్కటి నవల, చదివిస్తుంది. మనను కొత్తకొత్త ఆకాశాల అంచులకు తీసుకుపోతుంది. అది చదివిన తరవాత ప్రతిపాఠకుడూ మరో ప్రపంచంలో అడుగు పెడుతున్నట్లే భావించుకుంటాడు ...." అన్నాడు. ఆ అనువాదకుడు దాదాపు తన చెవులలో, అతిరహస్యంగా చెబుతున్నట్లు ఇదంతా దేనికోసరమో శ్రీధర్‌కు తెలుసు. తన నవల అనువాదం చేసే హక్కుల కోసం అడుగుతాడేమోనని భయం. వ్యాసాలు అయితే యివ్వవచ్చును అనుకున్నాడు మనసులో. అతను యేమీ అడగకుండానే వెళ్ళిపోయినాడు. మరో "డెలిగేట్"తో మాట్లాడేందుకు. 'అమ్మయ్య' అనిపించింది శ్రీధర్‌కు.

తరువాత సభల మధ్య విరామంలోఅరుణ కలుసుకుంది. ఇద్దరూ రెండు కుర్చీలు దగ్గరగా జరుపుకుని కూర్చునాన్నరు.

మీరు కవయిత్రి. నేను చిన్నతనంలో- చిన్నప్పుడు కవిత్వం వ్రాశాను. ఛందస్సులో పద్యాలు వ్రాశాను. తరువాత "ఫ్రీవెర్స్" కూడా....' అన్నాడు

ఆమె మాట్లాడలేదు. ఊరికే కూర్చుండిపోయింది. బహూశ మాట్లాడదేమోననిభయం వేసింది అతనికి. కాని ఒకటి రెండు నిమిషాలకే తేరుకున్నట్లు అంది "మీరు యిప్పుడు



యేమంత పెద్దవారయినారని?" అంది.

తరువాత యేవో సాహిత్యపు కబుర్లు చెప్పుకున్నారు.

అతను యింతవరకూ దాదాపో పదిమంది స్త్రీలను ఆత్మీయంగా భావించాడు. ఈ ఆత్మీకియత కొన్నిసందర్భాలలో చిరకాలం కొనసాగింది. కొన్ని సందర్భాలలో అయితే మూడునాళ్ళ ముచ్చటే అయింది. కాని అందరూ అతని అంతరంగాన్ని ఒకే రకంగా ఆకర్షించారు. తన ఆరాధన మూర్తికి చాల దగ్గరగా వచ్చిన వాళ్ళే అంతా. అతని, మన ఎవరి ముందు కూర్చుని మాట్లాడుతూ వున్న తనహృదయంలో పీఠంవేసుక్కూర్చున్న అతివ మనసునుముంచెత్తినముగ్ధ భావనలను ఆకట్టుకొన్న భామ- ముందు కూర్చున్నట్లే అనిపించేది. కాని ....అందరూ ఆ మూర్తికి దగ్గరగా వచ్చినట్లే అనిపించేవారుఆమూర్తి భవనంలో అరుణ ముందు కూర్చున్నప్పుడు 'యిది' అనిపించలేదు. ఇప్పుడు ఈ సభా అనిపిస్తూ వున్నది వేరు. తన మూర్తికి అతి చేరుగా వున్నది ఈమె, ఇంత మందిలో తననే వెదుక్కుంటూ వచ్చింది చేరువలో కూర్చుంది. ఉదయపు వెలుగు కిరణాలుఆమె చెక్కిళ్ళ మీద పడుతున్నాయి అవే తన వయిపు జారుతున్నాయి కూడా.

ఒంటరిగా ప్రయాణం చేసే మనిషి ఒక రకమయిన ఊహాప్రణయాలలో చిక్కుకుంటాడు. కాని యీ చిక్కులు త్వరగా తెమిలిపోతాయి. ఒకమారు ఒకనవలాకారిణిగురించి విన్నాడు "ఆమె ముందు నవలలు వ్రాసేవారు. తరువాత నాటకాలు.... ఇప్పుడు సినిమాకు సంభాషణలు వ్రాస్తున్నారు...." ఆమె యేమయినా చేయనీగాక చూడటానికి మటుకు ఆరోగ్యంగా పుష్టిగా కన్నుల పండువగా వుంది శ్రీధర్‌కు.

"తరువాత సింధీ భాషలో ఓ రచయితకలిశారు.నాకు అరుణ పరిచయమే: మంచి పిల్ల. నాకు జాలి" అన్నాడు.

"ఆమె పద్యాలు బాగుంటాయా?"

"చెప్పడం కష్టం. పొత్తిగా ఆడ కవిత్వం. ఎంతసేపూ ఊహాగానం, ప్రేమ. ప్రకృతి తప్పయింకేం కవిపించవు."

"మగ కవిత్వంలో మటుకు అంతకంటె మరేం వుందిలెండి. కాకపోతే ఆకలి మరి కాస్త హెచ్చు—"

"మొత్తం మీద సుకుమారంగా వుంటుంది ఆమె కవిత్వం-"

"సుకుమారం నిజాయితీకి నిదర్శనం కదా!"

"అవును. ఆమె నిజాయితీవున్న రచయిత్రి. సందేహం లేదు—"

"మరి- జీవితంలో........"

"జీవితంలో కూడా —"

"ఆమె భర్త యేం చేస్తారు?" అనడిగాడు శ్రీధర్ అమాయకంగా.

"అతను వివాహం చేసుకోలేదు. కవిత్వానికే అంకితం అయిపోయింది. కవితా దేశంలో అరుణ ఎంతగా కూరుకుపోయిందంటే వివాహం చేసుకుందుకు తత్సంబంధమయిన ఆలోచనలకయినా సమయం మిగలదు ఆమెకు—" అన్నాడు. శ్రీధర్ వెర్రివాడయిపోయినాడు ఈ మాటలు విని. మనిషి అందచందాలకు వివాహం అవడం, కాకపోవడానికి యెలా సంబంధం లేదో— ఆలోచించుకుంటూ వుండిపోయినాడు.

"సాయంత్రం ముగ్గురం కలిసే భోజనం చేద్దాం. ఆమెతో చెబుతాను-" అన్నాడు కొత్త మిత్రుడు.

"అరుణ — — —ఆమె యింకెక్కడికయినా వెడతారేమో?"

"లేదు నేను చెబుతానుగా—"

"మీ ఇష్టం. నాకు ఆమె అంటే అభిమానం యేర్పడుతోంది- అంత అందం. సుకుమారం. మంచి కవిత్వం——" అందము, తెలివి ఒకటవడం, అద్భుతంగా చేరడం— అపురూపం కదూ —?"

"ఇవేళ సాయంత్రమే-- మరచిపోకండి-"

"అలాగే- నేను రేపు వెళ్ళిపోతున్నాను కూడా!"

"అంత తొందరగానా? ఢిల్లీ అంతా చూడరా?"

"ఢిల్లీ నాకు పాతది—"

అంతలో అరుణ కూడా అక్కడకు వచ్చింది. "శ్రీధర్ రేపే వెళ్ళిపోతారట!" అన్నాడు అతను.

"అయితే పదండి," అని బయలుదేరతీసింది ఆమె "నాకు జంతర్ మంతర్ యెంతో యిష్టం ఎన్నిమార్లు చూశానో లెక్కలేదు—" అంది అరుణ.

ఢిల్లీ వెళ్ళిన వాళ్ళంతా "కుతుబ్ మీనార్" చూస్తారు. ఆ రోడ్డుకు మూడు మైళ్ళు ఇవతలే జయపూర్ మహారాజు నిర్మించిన నక్షత్రశాస్త్ర పరిశోధనాలయం వుంది. 'జంతర్ మంతర్' అంటే యిదే. తనకు యిష్టం అయినవాళ్ళతో ఈ స్థూపాలు చూడడం మరింత యిష్టం అని చెప్పింది— అరుణ.

"రాజా జయసింగ్‌కు లెక్కలంటే ప్రాణం. పద్దెనిమిదో శతాబ్దం ప్రారంభంలోనే యిక్కడ ఈ జంతర్ మంతర్





Phone : 986

**MOTUPALLI VEERASWAMY & SONS**

**R. P. ROAD, BHEEMAVARAM-534 201.**

**(ANDHRA PRADESH)**

కట్టించాడు. తరువాత, జయపూర్-బెనారస్-ఉజ్జయిని- మధురలలో కూడా కట్టించాడు-"

"మీకు 'ఎస్ట్రానమీ' లో ప్రవేశం వుందా?" అనడిగాడు శ్రీధర్.

"ఊహూ- రాజా జయసింగ్‌ను తలుచుకుంటూంటే వెర్రి ప్రేమ- అంతే!"

.........

"ఇక్కడ ఎన్ని యంత్రాలు వున్నాయనుకున్నారు?" అంది కళ్లు పెద్దవి చేస్తూ. వాళ్ళు సామ్రాట్ యంత్రం ముందుకు రాగానే. ఆమే చెప్పుకుపోతోంది- అతి ఉత్సాహంగా—— 'నాలుగు యంత్రాలు, ఆరు స్తూపాలు——'

"రామ యంత్రం" స్తూపాల ముందు నిలుచున్నారు. వలయాకారంగా జంట స్తూపాలు. "రెండూ కలిపి ఒకటే యంత్రం.

"సూర్యుడు ఏ అక్షాంశరేఖ మీద వున్నాడో చెబుతాయి యివి. సూర్యోదయ సమయంలో స్తంభం నీడ గోడ ఉపరితలం మీద పడుతుంది. సూర్యుడు ఆకాశంలో పైకి కనిపిస్తున్న కొద్దీ స్తంభం నీడ ఈ గోడ మీద కిందకు జారుతుంది. — ఈ లెక్కలన్నీ నాకు తెలియవు నాకంత అభిరుచిలేదు. కాని —— ఈ స్తూపాలు. యంత్రాలు. స్తంభాలు.... వీటి సహాయంతో గ్రహగతులు కనుక్కోవడం అనే ఆలోచన నన్ను ముగ్ధురాలిని చేస్తూంది" అంది అరుణ.

తరువాత జయప్రకాశ యంత్రం, మిశ్ర యంత్రం అన్నీ వివరంగా తిప్పుతూ చూపింది. సూర్యుడు ఏ రాశిలో ప్రయాణం చేస్తున్నాడో ఒక యంత్రం చూపిస్తుందని చెప్పింది.

"పంచాంగం, పుస్తకాలు, ఆధారం లేకుండా ఈ యంత్రాలతో గ్రహగతులు స్పష్టంగా మన కళ్ళతోనే చూడవచ్చును. ఆధునిక శాస్త్ర విజ్ఞానం యింకా స్పష్టంగా చెప్పని విషయాలు- మన మహారాజులు కొన్ని శతాబ్దాల వెనకనే నిర్మించి చూపారు. అద్భుతం కదూ...." యింకా యేమో చెబుతోంది.

శ్రీధర్‌కు మటుకు వెనకటి మాటలే చెవులలో మెదులుతున్నాయి.

"సూర్యుడు ఏ రాశిలో ప్రయాణం చేస్తున్నాడో చూపిస్తుంది ఈ యంత్రం"



-అని అరుణ అన్నప్పుడు "అరుణా! మన ప్రయాణం యే రాశిలో——" అనిపించింది అతనికి. అడగాలనుకున్నాడు. కాని తను ఎక్కడ- అరుణ ఎక్కడ ?

నక్క....నాగలోకం కాకపోవచ్చుగాని సింధీ కన్య——కవిత్వం రాసి ప్రఖ్యాతి పొందుతున్న విదుషి- తన ఆరాధ్య మూర్తికి అతి దగ్గరగా వచ్చిన మనిషి! కాదు—— తన ఆరాధన మూర్తి అరుణకి దగ్గరగా వుంది. అరుణ చూడకముందే ఆ మూర్తి తనకంతస్పష్టంగా ఎలా రూపు కట్టిందబ్బా అని ఆశ్చర్య పడసాగాడు శ్రీధర్. కాని-కాని-శారీరకంగా మానసికంగా ఎంత దూరం? ఆమె అభిరుచులు వేరు, తన అభిరుచులు యేమిటో తనకే యితమిద్ధంగా తెలియదు. అంత అయోమయం.

జంతర్ మంతర్ స్తూపాలను గురించి. వాటి వివరాలు కవిత్వంలాగ చదివేస్తోంది అరుణ.

రాజా జయసింగ్ మాట వచ్చినప్పుడల్లా ఆమె నేత్రాలు వికసించిన కలువ పువ్వులు అవుతున్నాయి.

"ఈ ఫోటోలు మీ దగ్గర వున్నాయా?" అనడిగింది.

"నాకు యింటరెస్ట్ తక్కువ" అందామనుకున్నాడు-కాని ఆమె చిన్నబుచ్చుకుంటుందేమోనని నవ్వి వూరుకున్నాడు.

ఒక సెట్-కలర్ ఫోటోల పాకెట్ తన కోసం "గైడ్" దగ్గర కొనుక్కువచ్చింది. తనకు యిచ్చింది "పారేసుకోకండి. జాగ్రత్తగా మీరు ట్రావెల్ కిట్‌లోనే వుంచుకోండి. ఏ వూరు వెళ్ళిన దగ్గర వుంటుంది" అంది.

"పారేసుకుంటానా? ప్రేమ కానుకలాగ భద్రంగా హృదయంలో దాచుకోనా?" అనుకున్నాడు.

ఆ సాయంత్రం భోజనం బల్ల దగ్గర ఒక పంజాబీ కవయిత్రి గురించి ప్రస్తావన వచ్చింది.

"ఆమె చాల మంచిది. నన్ను తల్లిలా ఆదరిస్తుంది" అంది అరుణ.

"అలాగా?"

"ఆమెకు సింధీభాషకూడా వచ్చు. కాని పుస్తకంలో వ్రాసినట్లు వుంటుంది భాష. గ్రాంథికం-"

కవిత్వం వ్రాసేవాళ్లు చాలమంది స్త్రీలు వున్నరా మీ భాషలో-"

"ఆ. స్త్రీల పరంపర మాది-"

"మాకూ వున్నారు. చాలామంది, సినిమాలకు పనికివచ్చే నవలలు వ్రాస్తారు."

"నా పద్యాలు వినాలనివుందా మీకు? లేదు కదూ!!"

"తప్పకుండా వింటాను. అదేంమాట?"

"కాని నాకు మీరు యెలా వ్రాస్తారో యేం వ్రాస్తారో తెలుసుకోవాలనుంది"

అతను బహునిదానంగా తాపీగా వివరిం

చారు. తన కథలు నవలలు, వ్యాసాలు— అందులో పాత్రలను గురించి—అందరూ జీవితం పొడుగునపైపైఅనురాగాలతో లోతులు లేని హృదయాలతో యెలా తెలియాడ తారో— అర్థం పర్థంలేని పనులు చేస్తారో తమకు ఏం కావాలో తెలియక ఎలా తపన పడతారో — ఇదంతా చెప్పాను. కాని తన పుస్తకం మొదటి నవల తర్వాత ప్రతిదీ దెబ్బతిన్నది. తన ఆకాశ మంతకీర్తిని నిలబెట్టలేదు ఈ సంగతి కూడ చెప్పాను.

"వచనరచన చాలాసుగమంగా "హాపీ"గా వుంటుంది గదూ?" అంది ఆమె.

"శబ్దంలో మనుషులను వాళ్ళ ప్రతీకలను లోతులను చూపటానికి కవిత్వమే మంచిది."

"ఆ పని మీరు వచనంలో చక్కగా చేస్తున్నారుగదా!" -ఈ వాక్యాన్ని అభినంద నగా తీసుకున్నాడు శ్రీధర్.

"ప్రేమకు కవిత్వమే మంచిది"

"ప్రేమ—? జీవితంలో ఇంకేం పని లేనట్లు?" ఆశ్చర్యంగా చూచింది అతని వైపు.

ఆమె ఒక కవితా సంపుటి అతనికి యిచ్చింది. ముందు పేజీమీద సంతకం చేసింది. సంతకానికి పైన ఏమో వ్రాసింది. అక్షరాలు ముద్దుగా, ఆప్యాయంగా కని పించాయి.

"జంతర్ మంతర్ ఫొటోల సెల్లో కవితా సంపుటం కంటె విలువయినది. అరు ణకు తన కవిత్వంకంటె రాజా జయసింగ్ స్థూపాలే ప్రియమయినవి" అనుకున్నాడు శ్రీధర్.

అతను అంతకుముందే సిద్ధం చేసుకు వచ్చిన ఒక "ప్రతి" నవల ఆమెకు అందిం చాడు "అనంతరం...." బాగా లావుగా వుండి అతనికి పేరు తీసుకురాని నవల. ఆమె చేతులలో పుస్తకంవుంచుతూ "లోపల పేజీలు తీసి చూడకండి-మీ ఊరు వెళ్ళే వరకూ" అన్నాడు.

లోపల పేజీలో అందంగా ఇంగ్లీషులో, ఆమెకు చప్పున అర్థం అయే భాషలో.

"అరుణ రాణికి-

ఈ పవిత్ర దేశంలో మీరు ఆ కొసను, నేను ఈ కొసను పుట్టి పెరగడం నాకు చాల ఖేదకారణం"

అని వ్రాశాడు.

(భాన్ అప్డెక్ కథానిక "ది బుల్గే రియన్ పొయెటెస్" దీనికి కొంత వరకు ప్రాతిపదిక) ●




Telegrams : 'SOWCAR' Guntur
'GOLD' Secunderabad
FOUNDED : 1918
Phones : 21849, 24046 Guntur
73124, 72777, 75607, Secunderabad

## M/s. BOORUGU VISWANADHAM

BANKERS, TOBACCO REDRYERS & EXPORTERS

*Head Office :* BOORUGU BUILDINGS, RASHTRAPATHY ROAD, SECUNDERABAD.

*Codes :* A. B. C. 5th & 6th EDITIONS ACME

**G. T. ROAD : : GUNTUR (S. India)**

Grams : 'GOLD'

## M/s. BOORUGU NAGAIAH RAJANNAH

JEWELLERS & SILVER EXPORTERS

**SHAROFF BAZAAR : : SECUNDERABAD.**

Grams : 'GOLD' SECUNDERABAD
Phones : 73124, 72777

## BOORUGU MAHADEVU & SONS

*Specialists in :* PEARLS & PRECIOUS STONES

**SHAROFF BAZAAR : : SECUNDERABAD**

Grams : 'GOLD'
Phone : 75607

## BOORUGU TEXTILES

*Dealers :* MAFATLAL GROUP.

KAILAS MARKET - TOBACCO BAZAAR

**SECUNDERABAD.**